మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
09 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com


# జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలి.





- ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్‌లను తక్షణమే నియమించాలి.
- ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్.
- విద్యార్థుల ఆటస్థలాన్ని శుభ్రం చేయాలి. కోతుల బెడదను పరిష్కరించాలి. ఎస్ఎఫ్ఐ.

**భద్రాచలం సెప్టెంబర్ 8 మన మీ వార్త:** జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్‌లను తక్షణమే నియమించాలని ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఫోర్త్ క్లాస్ సిబ్బంది లేకపోవడంతో పాఠశాల పరిశుభ్రత, నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ నియామకం చేపట్టి పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన వాతావరణం కల్పించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు వినియోగించే ఆటస్థలాన్ని పూర్తిగా శుభ్రం చేయించి, ఆటలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పరిసరాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని, విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కోతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీహరికా, రాజేశ్వరి, నిహారిక, మౌనిక, సోనియా, నందిని, లిఖిత, రాజేశ్వరి, గీతిక, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల ఉన్మాది తాతా మధును దళిత, బహుజన వర్గాలు వెలివేయండి.




**ఖమ్మం సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ నందు దళిత స్పీకర్ పై తాతా మధు అనిచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ సామాజిక వర్గాలు రాజ్యంలో విలువైన స్థానంలో ఉంటే ఈ ఆధిపత్య కులాల స్వభావం అత్యంత క్రూరత్వంగా ఉంటుందని రుజువు అవుతుంది.అందులో భాగంగానే తన యొక్క కుల కురత్వాన్ని దళిత స్పీకర్ అయినటువంటి గడ్డం ప్రభాకర్ గారిపై శాసనమండలి నాయకులు తాతా మధు అనుచిత వ్యాఖ్యలు సామాజిక వర్గాలను కించపరిచేలా అవమానించేలా అవహేళన చేసేలా ఉన్నాయి. అంతటి దుర్మార్గుడు ఒక్క నిమిషం కూడా శాసనమండలలో ఉండే అర్హత లేదు. అతను ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఆధిపత్యం చెలాయించడానికి వీలులేదని రాజ్యాంగ విరుద్ధంగా దళిత స్పీకర్ అవమానించినందుకు అత్యంత కఠినమైన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. అతని వి ఆర్ ఎస్ పార్టీ నుంచి బహిష్కరించని ఎడల ఆ పార్టీలో ఉన్న దళిత బహుజనలో ఆ పార్టీని బహిష్కరించాలని కోరారు. మాల మహానాడు నాయకులు గుంటేటి వీరభద్రం మాట్లాడుతూ ఇది కుల ఉన్మాద చర్యఅని తాతా మధుని ప్రభుత్వాలు న్యాయస్థానాలు కఠినంగా శిక్షించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. మాల మహానాడు నాయకులు లింగాల రవి మాట్లాడుతూ.. ఇంతటి నీచమైన కుల ఉన్మాది శాసనమండలి సభ్యుడు శాసనమండలిలో ఉండే అర్హత లేదని ఇతనికి రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాయకులు బసవయ్య మహారాజ్, అనిల్ మహారాజ్, జేఏసీ నాయకులు శివరాత్రి కృష్ణ, కటకం లక్ష్మి, వల్లెపు సోమరాజు, అమిద్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి.





- పల్లెగూడెం ఎన్ఎస్పి కాలువ పునరుద్ధరణ పనులు, వి.వి. పాలెం డీప్‌కట్ వద్ద జలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

**ఖమ్మం సెప్టెంబరు 08 మీ వార్త ప్రతినిధి:** సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను సుమోటుగా స్వీకరించండి.

- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి.
- టి బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్.



**కారేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** హైదరాబాద్ లో సోమవారం జరిగిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తీవ్ర దుష్ప్రపద జలంతో వాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని సంబంధిత వ్యక్తులపై సుమోటుగా స్వీకరించి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర్ నరేష్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ లపై వాట్సాప్ మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా వేదికగా అవమానించే విధంగా చిల్లర పోస్టులు పెట్టిన ఎవరైనా అవమానించిన ఇతరుల ముందు వారిని అగౌరపరిచిన ఎస్సీ ఎస్టీ పరిధిలోకి వస్తాయని అన్నారు. ప్రజా ప్రతినిధులు హుందాగా వ్యవహరించాలని ఒకరి మనోభావాలను కించపరిచే విధంగా ఉండకూడదని అన్నారు. దీనికి బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ తాతా మధు అక్రమ అరెస్ట్ అమానుషం.

- బిఆర్ఎస్ నాయకులు ఆదూరి ప్రసాద్.



**కామేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు ను మంగళవారం హైదరాబాద్ లో అరెస్ట్ చేసి న్యాయ కస్టడీకి తరలించే చర్యను కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఆదూరి ప్రసాద్ మంగళవారం తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం, ప్రజల గొంతుకగా నిలిచే నాయకులను అక్రమ కేసులతో అరెస్ట్ చేయడం సరికాదు అన్నారు. తాతా మధు పై తీసుకున్న చర్యలను వెంటనే పునఃపరిశీలించి, భేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంపై దాడులు మానుకోవాలని, అక్రమ అరెస్టులు ఆపాలని కోరారు.

## ముచ్చర్ల లో పిచ్చి మొక్కల నివారణకు చర్యలు:సర్పంచ్ లూసీ



**కామేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పిచ్చి మొక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళవారం తెలిపారు. అందులో భాగంగా కబరస్తాన్, ముత్యాలమ్మ తల్లి ఆలయం, ఎస్సీ కాలనీ లో పిచ్చి మొక్కల నివారణకు అవసరమైన మందును స్ప్రే చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు జాప్యంపై విచారణ.

- ఎంబి రికార్డులు పరిశీలన సమస్య పరిష్కరించనున్నట్లు వెల్లడి: డి ఎల్ పి ఓ రాంబాబు.



**కారేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల సమస్య త్వరలో పరిష్కరిస్తామని ఖమ్మం డివిజన్ డిఎల్పిఓ రాంబాబు అన్నారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ లో పెండింగ్ బిల్లులు చెల్లింపు లో జరుగుతున్న జాప్యం పై గ్రామ సర్పంచ్ హేమలత మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిపిఓ వినోద్ ఖమ్మం డివిజన్ డి ఎల్ పి ఓ కల్లూరు డివిజన్ డి ఎల్ పి ఓ విజయలక్ష్మి లు ఎంపీడీవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. పెండింగ్ బిల్లులకు సంబంధించి ఎంపీ రికార్డులను పరిశీలించడంతోపాటు సంబంధిత ఆపరేటర్లను ఎందుకు జాప్యం జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ పంచాయితీల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా చేసిన పనులను పరిశీలించి చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. అయితే గ్రావెల్ తోలకాలకు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ లేకపోవడంతో వాటికి సంబంధించి పూర్తి పరిశీలనైన తర్వాతనే పెల్లింపులు జరుగుతాయి అన్నారు. పంచాయతీలలో సమన్వయ లోపంతో.. సమస్యలు వస్తున్నాయని వాటిని సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. త్వరలోనే పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు.

## తూంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాయిగూడెం గ్రామానికి చెందిన బోయిన రేణుకా రావు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన బోయిన రేణుకా రావు ఖమ్మం నగరంలోని రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దయాకర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు, మాజీ ఎంపీపీ కోర్లకుంట నాగేశ్వరరావు, బోయిన నరసింహారావు, కోసూరు రాజబాబు, బోయిన గురవయ్య, తీగ రాములు, బోయిన హుస్సేన్, ఎన్నబోయిన కమలాకర్, తీగ సైదులు, బోయిన నాగరాణి ఆకం రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర లైజనింగ్ ఆఫీసర్ గా మంగాపురం వాసి..



**నేలకొండపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ఆర్ సి:** టీజీఎన్పిడీసీఎల్ లో గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరకు సంస్థ సీఎండీ ఆరుగురు తో లైజన్ ఆఫీసర్లతో కమిటి ఏర్పాటు చేశారు. కమిటి లో ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ కోటేశ్వరరావు ను ఎంపిక చేశారు. విద్యుత్ సంస్థ లో పని చేస్తున్న గిరిజన ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారం సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ డైరెక్టర్ జితేష్ వి.పాటిల్ లైజనింగ్ ఆఫీసర్ల ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వలు జారీ చేశారు. డీఈఈ గా పని చేస్తున్న కోటేశ్వరరావు ను నియామకం సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ సంస్థ నుంచి ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సంస్థ ప్రతిష్ఠ మరింత పెరిగే విధంగా పని చేస్తానని అన్నారు. తన పై నమ్మకంతో సీఎండీ లైజనింగ్ ఆఫీసర్గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బానోత్ భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు.

- పార్టీ ఆధ్వర్యంలో భద్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**కామేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం లాల్య తండాకు చెందిన బానోత్ భద్రమ్మ (40) మృతి చెందింది. దీంతో భద్రమ్మ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీర రాకేష్, మద్దులపల్లి ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, మండల నాయకులు కాట్రాల రాంబాబు, సామ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, అజ్మీర హరీష్, కడారి సైదులు, భూక్య అమర్ సింగ్, భూక్య శ్రీను, బానోత్ రమేష్, భూక్య దేవుజ పరామర్శించారు. భద్రమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సాయంగా మంగళవారం అందజేశారు

## సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల పేర్ల లో వచ్చిన అక్షర తప్పులను సరిదిద్దే ప్రక్రియ.

- నోటీసులు అందుకున్న ఓటర్ల పేర్లలోని తప్పులను సరిచేస్తాం.
- ఆందోళన పడవలసిన అవసరం లేదు: ఎమ్మార్వో జగదీశ్వర్ ప్రసాద్.



**చంద్రుగొండ సెప్టెంబర్ 08 మన మీ వార్త :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ ఓటర్ల నుండి ధృవీకరణ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు ఓటర్లకు ఓటర్ లిస్టులో నమోదైన పేర్లలో కొన్ని తప్పులు ఉండడం మూలంగా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. దీని కొరకు ఓటర్లు తమ ఓటు గల్లంతవుతుందని భయపడవలసిన అవసరం లేదని అన్నారు అదేవిధంగా ఓటు వచ్చిన వారు తమ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఓటు పై ఉన్న అభ్యంతరాలను నిరభ్యంతరంగా తొలగించుకోవచ్చునున్నారు సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ లిస్టులో పేర్లు తప్పు పడ్డ వారు కి ఇంకా ఎన్నికల సంఘం గడువు పెంచిందని సూచించారు. ఓటర్లకు ఏదైనా సూచనలు మీ బిఎల్వోలని అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధు, తిరుమల రావు, అశోక్, శంకర్ జి పి ఎల్ వో లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు..

# దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస.



**ఖమ్మం సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో ప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలో దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస పాల్గొని దివ్యాంగులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగజన్ కౌశల్ వికాస్ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవకాశాలను,దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల హక్కుల చట్టం,2016 ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు, రక్షణలు, సమాన అవకాశాల గురించి వివరించారు. దివ్యాంగుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకొని సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎ. ప్రమీల, డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాదులు, సంబంధిత శాఖ సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ దిష్టి బొమ్మ దగ్ధం.

- జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య.



**ఖమ్మం సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు అడపా హారిక నాయుడు,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్ , జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, శ్రేణులతో కలిసి ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన రాజ్యాంగబద్ధ స్పీకర్ పదవి లో ఉన్న గడ్డం ప్రసాద్ పై శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తాతా మధుసూదన్ దిష్టి బొమ్మ దగ్ధం చేయనైనది. ఈ సందర్భంగా జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ తాతా మధుసూదన్ వ్యాక్యలు దళిత జాతిని బాధించాయని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అటువంటి వ్యాఖ్యలు చేసిన తాతా మధుసూదన్ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఎస్ ఎస్ సెల్ కార్యదర్శి ఆంతోటి సురేష్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, చింతమల్ల రవి కుమార్, దామా స్వరూప, నాయకులు బిక్షపతి రాథోడ్, ఏలూరి రవికుమార్, లింగాల రవికుమార్, కందుల శ్రీను, జంగాల లక్ష్మీనారాయణ, ఆరెంపుల రామయ్య, కందుకూరి వెంకటనారాయణ, తోళ్ళ రాకేష్, నారపోగు సుదర్శన్, తాళ్ళ వెంకటేశ్వర్లు, పంది రాజు గౌడ్, మెలిక రాజు, బలుసు లక్ష్మీ, ఇటిక్యాల లత, చట్టు మంగ, కవిరాజు, మీసాల నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తాతా మధు అరెస్టు అప్రజాస్వామికం.

- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా: చర్ల బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం.
- మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై సీఎం క్షమాపణ చెప్పాలి.



**చర్ల సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధును అక్రమంగా అరెస్టు చేయడాన్ని చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రజల తరఫున బీఆర్ఎస్ నాయకులు ఉద్యమాలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అణచివేసే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, కింద పడేసి తొక్కడం, మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా మెడ పట్టుకుని తోసేయడం, చీరలు లాగి అవమానించడం వంటి ఘటనలు తెలంగాణ రాజకీయ చరిత్రలో ఎన్నడూ జరగలేదని వారు అన్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా దృష్టి మళ్లించేందుకే ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను పట్టుకుని అరెస్టు చేశారని విమర్శించారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాల సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలు గౌరవనీయులైన స్పీకర్‌కు బాధ కలిగించినట్లయితే, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని తాతా మధు స్వయంగా ప్రకటించినప్పటికీ అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆరోపించారు. ప్రజాప్రతినిధులైన మహిళా ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సాక్షిగా జరిగిన అవమానం తెలంగాణ మహిళలందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో జరిగిన ఘటనలకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలపై నిరసన.



**చర్ల సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చర్ల మండల ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లపు దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జెండాలు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని గౌరవించాలని, దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ ని కించపరిచేలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండొచ్చు కానీ వ్యక్తిగత దూషణలు సరికాదని తమ నిరసనను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు మెంబర్ గుండెపుడి భాస్కరరావు, యాలం రమేష్, మమ్మినేని అరవింద్, గూడపాటి రంజిత్, మేడ బత్తిని వాసు, శ్యాంసుందర్, నరసింహమూర్తి, ఆర్.కొత్తగూడెం గ్రామ అధ్యక్షులు కారం సుధాకర్, కుయ్యం శ్రీను, నూపా కృష్ణ, మండల గ్రామ అధ్యక్షులు, నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న తోటి మిత్రులు.. టాటా మ్యాజిక్ యూనియన్ మానవత్వం!

**చర్ల సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండలంలోని విజయ కాలనీకి చెందిన టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యుడు డబ్బుల నాగరాజు అకాల మరణం చెందడం పట్ల యూనియన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తోటి సభ్యుడు మృతి చెందడంతో ఆ కుటుంబానికి భరోసానిచ్చేందుకు యూనియన్ నాయకులు ముందుకు వచ్చారు. మానవతా దృక్పథంతో చర్ల శ్రీ సమ్మక్క సారలమ్మ టాటా మ్యాజిక్ యూనియన్ తరఫున మంగళవారం నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ మిడియం కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కోగిల బుచ్చన్న, అంజిబాబు, పూజారి నాగార్జున, వెంకట్, పఠాన్ ఆరిఫ్, లంగరి వంశీ తదితరులు పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తాం:

ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ మిడియం కృష్ణ



మాట్లాడుతూ.. నాగరాజుకు కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా, యూనియన్ తరఫున ప్రతి సభ్యునికి లేబర్ ఇన్సూరెన్స్ చేయించి కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘ సభ్యులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సంధర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ అక్షరాస్యతే అభివృద్ధికి బలమైన పునాది అని, అజ్ఞానాన్ని తొలగించే ఆయుధం అక్షరాస్యత అని, అక్షరాస్యతే సమాన అవకాశాలకు తొలి మెట్టు అని, అక్షరాస్యత పెరిగితే సమాజంలో చైతన్యం పెరుగుతుందని త్వరలో మన వీధి మన చదువు కార్యక్రమం ద్వారా అనేకమంది నిరక్షరాస్యుల దగ్గరకు వెళ్లి చైతన్యం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేలా నరసింహారెడ్డి, పగిడి కత్తుల వెంకన్న, రంగారావు, సుధాకర్ నారాయణ, అభిమానుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియకు సహకరించండి.





- నోటీసులు అందుకున్న సర్టిఫికెట్ అందజేయండి.
- గాదపాడు సర్పంచి భూక్య రంజిత్ కుమార్.

**కారేపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని వ్యక్తులకు సంబంధించి సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు ఇచ్చిన ప్రతి కరు తమ సర్టిఫికెట్ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని గాదెపాడు గ్రామ సర్పంచ్భూక్య రంజిత్ కుమార్ అన్నారు. సింగరేణి మండలం గాదపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ ఆఫీస్ నందు మంగళవారం సర్ ప్రక్రియకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా 260 మంది ఓటర్ల ఓటర్ లిస్టులో పేర్లు తప్పుగా ఉన్నందున జిపిఓవారికి నోటీస్ ఇవ్వడం జరిగింది అన్నారు అయితే. గ్రామ సభ యందు 130 మంది ఓటర్లు వారి యొక్క కులం సర్టిఫికెట్ సమర్పించి ఆన్లైన్లో ఫోటో ఫోటో దిగారు. మిగతా వారు బుధవారం జరిగే పంచాయతీ ఆఫీసులో సర్ ప్రోగ్రాం లో పాల్గొని సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా ఓటర్లని కోరారు ఈ విషయమై గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి ఆర్ ఏ ఈ రాజశేఖర్, జిపిఓ శ్రీనివాస్, కోమట్ల గూడెం సెక్రెటరీ ఉప సర్పంచ్ నన్నేబోయిన ఉపేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోరం కనకయ్య.

- కోరం 65 వ, జన్మదిన వేడుకలలో మల్లిబాబ యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, షేక్ పతే మహమ్మద్.

**కామేపల్లి, సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** గతంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు మరిచిన వారిలాగా కాకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల వారికి ఇల్లందు నియోజకవర్గానికి ముఖ్యంగా కామేపల్లి మండలానికి అనేక నిధులు తెచ్చి మండల అభివృద్ధి కి కృషి చేస్తున్న మహా వ్యక్తి శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కోరం కనకయ్య అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత యాజమాన్యం ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య 65వ,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ నేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ నాయకు లు పార్టీ కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ.. 2014లో మొదటిసారిగా ఇల్లందు



నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆ తరువాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్ గా, 2023లో తిరిగి ఎమ్మెల్యేగా, ప్రస్తుతం తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ గా రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అత్యంత ప్రియమైన నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా, అభివృద్ధి కొరకు మంత్రులు, సీఎం వద్ద ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని, కామేపల్లి మండలానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయటం జరిగిందని, అవసరమైన ప్రతి చోట బోర్లు వేయడం జరిగిందని అంతేకాకుండా 2014 నుండి వారి అడుగుజాడల్లో నడుస్తున్న తనను తన సొంత సోదరునిగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న వ్యక్తి కోరం కనకయ్య అని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తిని చూసి ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, కనకయ్య ఇలాగే అంచలంచెలుగా ఎదిగి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రబ్బానీ పాషా, ఓ బిసి జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, తురక బిక్షం, బానోతు లక్క్ష, దేరంగుల రామారావు, బండి ఉపేందర్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పగిడిపల్లి రాములు, చల్ల మల్లయ్య, అయూబ్, కిషన్, రాజు, గయాజ్, శ్రీను, కుమార్, సంత వ్యాపారస్తులు, బేరగాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్ -- రిమాండ్‌కు తరలింపు.





**భద్రాచలం సెప్టెంబర్ 08 మన మీ వార్త:** భద్రాచలం పట్టణంలో గత కొంత కాలంగా వరుసగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలు జరుగుతున్నట్లుగా పిర్యాదులు అందగా, అట్టి పిర్యదులపై కేసులు నమోదు చేసి మంగళవారం భద్రాచలం డి.ఎస్.పి. యం. అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ ఎస్సై. బి.రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి భద్రాచలంలోని కూనవరం రోడ్ లో వాహనాల తనిఖి చేయుచుండగా ఒక మోటార్ సైకిల్ పై వెళుతున్న గుగులోత్ శ్రీను, తండ్రి పేరు: భాను దేవా, గాంది నగర్, సారపాక, అను అతనిని ఆపి అతను నడుపుతున్న మోటార్ సైకిల్ యొక్క డాక్యుమెంట్స్ చూపించమని అడగగా అతను సరైన డాక్యుమెంట్స్ చుపించకపోవడంతో అతనిని పట్టుకొని విచారించగా అతను గత కొంత కాలంగా భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాలలో మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకొగా అతని వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాదిన పరుచుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. నిందితుడి పై గతంలో కూడా పలు దొంగతనం కేసులు కలవు.

మోటార్ సైకిల్ దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసుల ప్రత్యేక నిఘా మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు అని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ వాహనాల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి, విలైనంత వరకు ప్రజలు తమ ఏరియాలలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్బంగా భద్రాచలం డి ఎస్ పి అరుణ్ కుమార్ తెలిపినారు.

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నఅప్రజాస్వామిక, నిరంకుశ పోకడలపై,ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కౌరవ సభ'గా మార్చిందని ధ్వజమెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను సభకు రాకుండా పోలీసు బలగాలతో అక్రమంగా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీకాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువలను పక్కనబెట్టి పోలీసులతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనిబొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తుపాకీలు, లాఠీలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. అదేవిదంగా బీఆర్ఎస్ అగ్రనేతలు, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడిన పోలీసులపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకుప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు

## భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పీఏ కళ్యాణ్ అరెస్ట్

**భద్రాచలం** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు ఏపీ కళ్యాణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడు ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేసినట్లు పిర్యాదులు రావడంతో కేసు నమోదయింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆధారాలు సేకరించి కళ్యాణ్ కుమార్ను అరెస్ట్ చేసారు.

## గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల కదం. మహిళల భద్రతపై చైతన్యం

**రాజవొమ్మంగి :** గంజాయి నిర్మూలనకు యువతను భాగస్వాములను చేస్తూ, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో రాజవొమ్మంగిలో సోమవారం విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి హైస్కూల్ నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై నినాదాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. అనంతరం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి మహిళా చట్టాలు, శక్తి యాప్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులై విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి నిర్మూలనలో యువత కూడా బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సీఐ మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై వివరించడంతో పాటు గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సూచించారు. మహిళలు, బాలికలు తమకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కూడా విద్యార్థులకు మహిళా భద్రత, చెడు వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నుంచి సెంటర్‌లో నిర్వహించిన మానవహారం వరకు గంజాయి నిర్మూలన, మహిళల భద్రతపై స్పష్టమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమంపై విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఊరట..

**పోలీసులకు కీలక ఆదేశాలు**

**హైదరాబాద్:** అసెంబ్లీకి వెళ్లే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దని తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.అసెంబ్లీ నిబంధనలను ఉల్లంఘించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని హైకోర్టు పేర్కొంది. శాసనసభ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.

## స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఏ చైర్మన్ ఒగ్గు దామోదర్, , మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు జెట్టి రమేష్, బైరా సంతోష్, గుగ్రాల బాల్ నరసింహారెడ్డి, గాజ శ్రీనివాస్, తిరుపతి, గండికోట సురేష్, జెల్ల ప్రభాకర్,, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి, కుసుంబ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏటూరునాగారం ఐటీడిఏ పీవో కి అందజేశారు.1976 నుండి 50 ఏళ్లుగా రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి లంబాడీలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఇందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను సిద్దిపేట, సిరిసిల్ల, మహబూబ్ నగర్ తదితర జిల్లాలకు తరలిస్తున్నారని, స్థానిక ఏజెన్సీ మండలాలకు చుక్క నీరు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఐటీడీఏ ద్వారానే పరిపాలన కొనసాగించాలని, లేనియెడల లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై దుర్భాషలు ప్రజాస్వామ్యంపై దాడి:

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు

**కరీంనగర్** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తీవ్రంగా ఖండించారు. దళితుడైన స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించడం అవమానకరమని పేర్కొన్న ఆయన, తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని శాసనమండలి చైర్మన్‌ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తాతా మధు చట్టసభలకు పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాజేందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవులను అవమానించడం వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా రాజ్యాంగం, దళిత సమాజం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు.

## ఆళ్లగడ్డ లో గణేష్ ఉత్సవాలు అందరూ సహకరించాలి.. సి. ఐ

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని మతాల పెద్దలు, ప్రజలు సహకరించాలని ఆళ్లగడ్డ టౌన్ సీఐ నాగరాజరావు కోరారు. సోమవారం సాయంత్రం టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సింగిల్ విండోలో ప్రత్యేక పోర్టల్ ద్వారా అనుమతి పొందాలన్నారు. గణేష్ మంటపాల దగ్గర అశ్లీల నృత్యాలు, డీజే లు నిషిద్ధమన్నారు. గణేష్ ఉత్సవాలలో ఈవ్ టీజింగ్ లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నాగరాజు రావ్ హెచ్చరించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని గణేష్ ఉత్సవ కమిటీలకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం సాయంత్రం లోగా పూర్తయ్యేలా చూసుకోవాలని సీఐ నాగరాజరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి, ముస్లిం మత పెద్ద అమీర్ భాష, ఎస్.ఐలు చిన్న పీరయ్య, శ్రీనివాస గౌడ్, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో ధూషించడం ఆక్షేపణీయన్నారు. స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగాని రాజు, మంచాల అంజయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ దొంగల ఆటకు పోలీసుల చెక్..

**నరసరావుపేట:** నరసరావుపేట పట్టణంలో వరుసగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలకు పోలీసులు చెక్ పెట్టారు. ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన నరసరావుపేట 1వ పట్టణ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 22 దొంగిలించబడిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు ఆదేశాల మేరకు నరసరావుపేట 1వ పట్టణ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడైన ×యన్నబత్తుని మణికంఠ (22) ను సెప్టెంబర్ 6న సాయంత్రం 6.30 గంటలకు నరసరావుపేట టౌన్ ఫస్ట్ గేట్ నుంచి షాలేం నగర్ వైపు వెళ్లే రహదారిలో అరెస్ట్ చేశారు.మార్చి నుంచి ఆగస్టు వరకు వరుస దొంగతనాలు..పోలీసుల విచారణలో నిందితుడు 2026 మార్చి నుంచి ఆగస్టు వరకు నరసరావుపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

# శానిటేషన్ కోసం పైలైట్ ప్రాజెక్ట్ గా 20 గ్రామాలు ఎంపిక.

- నమస్తే కార్యక్రమంలో సిబ్బంది కి ప్రోత్సాహకాలు.
- జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 08 మీ వార్త ఆర్ సి:** శానిటేషన్ లో భాగంగా ప్రత్యేకంగా నాలుగు విభాగాలను నిర్వహించేందుకు జిల్లాలో 20 గ్రామాలను ఎంపిక చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి జీ.వినోద్ కుమార్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సర్పంచ్ మరియు అధికారులతో వివిధ అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... శానిటేషన్ లో నాలుగు విభాగాలను చేసినట్లు తెలిపారు.అందులో తడి, పొడి చెత్త తో పాటు ప్రమాదకర చెత్త, శానిటేషన్ చెత్త గా విభజించినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు ప్రత్యేకంగా జిల్లాలో 20. గామాలను పెలెట్ ప్రాజెక్ గా ఎంపికి చేసినటు తెలిపారు. ఎంపికైన గ్రామాలలో త్వరలోనే కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.కార్యక్రమం విజయవంతమైన తరువాత జిల్లాలో అన్ని గ్రామాలలో రూపొందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పంచాయతీ కార్మికులకు బెనిఫిట్స్ ను అందించేందుకు ప్రత్యేకంగా నమస్తే కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు గా 2, 500 మందికి వివిధ రకాల బెనిఫిట్స్ ను అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డ్రైడే ...ఫ్రైడే కార్యక్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. అవగాహన కోసం మహిళ సమాఖ్య సభ్యులు, పాఠశాల విద్యార్థులతో ప్రదర్శనలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రతీ ఇంట ఇంకుడు గుంతలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జీపీడీపీ జిల్లా ముందంజలో ఉందన్నారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ.

- ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చావు డప్పులతో కే.సి.ఆర్, తాతా మధు దిష్టి బొమ్మల దహనం.

**దమ్మపేట సెప్టెంబర్ 08 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు చావు డప్పులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ లో కాంగ్రెస్ శ్రేణులు కే.సి.ఆర్, తాతా మధు ల దిష్టి బొమ్మలను దహనం చేయడాన్ని పోలీసులు అడ్డుకొని కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు నడిరోడ్డు పై దహనం చేసి డౌన్ డౌన్ కే.సి.ఆర్ అంటూ నినాదాలు చేశారు. అడ్డుకున్న పోలీసులను పోలీస్ జులుం నశించాలి అని నినాదాలు చేశారు. తదనంతరం వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి దళిత స్పీకర్ పై అమానుష వ్యాఖ్యలు సిగ్గుచేటని, స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా బిఆర్ఎస్ నాయకుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని, స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని, క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు





కక్కిరాల రమేష్ , పట్టణ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, పగడాల రాంబాబు డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో అభ్యంతరం లేకపోయినా, రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని సీనియర్ మండల నాయకులు పగడాల కృష్ణారావు, వాసం శ్రీను, బొల్లికొండ నాగేశ్వరరావు, అత్తులూరి వెంకట రామారావు, కూరం అర్జునరావు, గుజ్జుల శ్రీనివాసరావు, చింతలపాటి మురళీ, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, కొవ్వలి వినోద్ కుమార్, వనమాల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కునశోత్ నరేష్, రొయ్యల కుమార్ ఈశ్వరప్రగడ నాగభూషణం, చిలకా శ్రీను, జెట్టి వెంకటేశ్వరరావు, కొయ్యల ప్రసాద్ నిరసనను కొనసాగించి ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ పదవిని అవమానించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం ఉపేక్షించకూడదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నశెట్టి చిట్టిబాబు, ముక్తేశ్వరరావు, దేవయ్య, పగడాల కృష్ణారావు, వేముల శ్రీను, గట్ల సర్వేశ్వరరావు, ఆంగోత్ శ్రీను,నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, షేక్ రఫీ, రషీద్, అన్నవరపు నాగేంద్రరావు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం.

- ముస్తఫానగర్ ఏషియన్ పెయింట్స్ కలర్ క్యూబ్ సెంటర్ ఘనంగాప్రారంభం.

**ఖమ్మం సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మంలోనే మొట్టమొదటిసారిగా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏషియన్ పెయింట్స్ కలర్ క్యూబ్ సెంటర్'ను ముస్తఫానగర్‌లోని శ్రీలక్ష్మి శ్రీనివాస ఎంటర్ ప్రైజస్ షాప్ లో ఏషియన్ పెయింట్స్ రీజినల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి ఘనంగా మంగళ వారం ప్రారంభించారు. ఇంటికి రంగులు వేయడం అంటే కేవలం గోడలను అలంకరించడం మాత్రమే కాదు అది మన అభిరుచికి, అనుబంధాలకు ప్రతీక. మీ కలల సౌధాన్ని మరింత అందంగా, నూతన శోభతో తీర్చిదిద్దేందుకు ఖమ్మం నగరంలో ప్రముఖ వ్యాపార సంస్థ శ్రీలక్ష్మి శ్రీనివాస ఎంటర్ ప్రైజస్ ఒక అద్భుతమైన అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఖమ్మంలోనే మొట్టమొదటిసారిగా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏషియన్ పెయింట్స్ కలర్ క్యూబ్ సెంటర్ ను ముస్తఫానగర్‌లోని శ్రీలక్ష్మి శ్రీనివాస ఎంటర్ ప్రైజస్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. కలర్ క్యూబ్ సెంటర్ ప్రత్యేకతలు డిజిటల్ విజ్యువలైజేషన్ రంగులు వేయకముందే, మీ ఇల్లు పూర్తి స్థాయిలో ఏ రంగులో ఎలా కనిపిస్తుందో త్రి డి విజ్యువలైజేషన్ ద్వారా ప్రత్యక్షంగా చూసుకునే వెసులుబాటు. వేల రకాల కలర్ షేడ్స్ ఏషియన్ పెయింట్స్ కి చెందిన లేటెస్ట్ ట్రెండింగ్ కలర్స్, టెక్చర్స్, డిజైనర్ ఫినిషింగ్స్ ఒకే చోట లభ్యం.నిపుణుల సలహాలు పెయింటింగ్ ఎంపికలో గందరగోళం లేకుండా, మీ ఇంటి నిర్మాణ శైలికి తగిన రంగులను సూచించేందుకు అనుభవజ్ఞులైన నిపుణుల మార్గదర్శకత్వం.నాణ్యమైన ఉత్పత్తులు: వంద శాతం కల్తీ లేని, అసలైన ఏషియన్ పెయింట్స్ ఉత్పత్తులు హోల్‌సేల్ ధరలకే లభించే ఏకైక కేంద్రం.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు తూమాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజలకు అత్యుత్తమ సేవలు, నూతన సాంకేతికతను అందించాలనే లక్ష్యంతోనే ఈ మొదటి ఏషియన్ పెయింట్స్ కలర్ క్యూబ్ సెంటర్‌ను ముస్తఫానగర్‌లో ఏర్పాటు చేశాం. మీ ఇంటికి తగిన సరైన రంగులను ఎంచుకోవడానికి ప్రతి




ఒక్కరూ మా కేంద్రాన్ని సందర్శించాల్సిందిగా కోరుతున్నాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో శివకుమార్ ఏరియా మేనేజర్, అమర్నాథ్ రెడ్డి రీజినల్ మేనేజర్, లంక శ్రీనివాస్ మేనేజర్, తూమాటి శ్రీనివాస్ రెడ్డి షాప్ ఓనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల పెయింటర్స్, హౌస్ ఓనర్స్ భారీ గా రావాలని షాప్ ఓనర్ కోరారు.

# కామేపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన.

- ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం.

**కామేపల్లి, సెప్టెంబర్ 08 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించి తాతా మధు దిష్టిబొమ్మను రాజీవ్ గాంధీ సెంటర్ లో దగ్ధం చేశారు. దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనం అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు
ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత అవమానకర పదజాలంతో మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన విష యమన్నారు. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాప్రతినిధిని అవమానించడం మాత్రమే కాదని, యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ రాజకీయ సంస్కృతిగా మారిందా? అని



ప్రశ్నించారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, దళిత సమాజానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డీసీసీ సెక్రటరీ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కొమ్మినే పల్లి సర్పంచ్ బి.అనురాధ, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, సర్పంచులు రెడ్డి,భాషా, ఉప సర్పంచులు రాము, మేకల మల్లికార్జున్, మార్కెట్ డైరెక్టర్ జి.గబ్రు నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, తిరుపతయ్య, ఎడ్లపల్లి శేషగిరిరావు, సుధానపు కోటయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలి.





- ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి.
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు.

**భద్రాచలం సెప్టెంబర్ 08 మన మీ వార్త:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ రాజకీయ సంస్కృతిగా మారిందా? అని వారు ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతీరాల రవికుమార్ మాట్లాడుతూ.. దళిత సమాజానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనమన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు సమాధానం చెప్పకుండా మీరు ఫామ్ హౌస్ లో ఉండి మీ ఎమ్మెల్సీల కు దళితులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయమని చెప్పి పంపిస్తున్నారా అని ప్రశ్నించారు.? దళిత సమాజ మనోభావాలను, రాజ్యాంగ విలువలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు తాతా మధు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడానికి దళిత ప్రజాప్రతినిధుల ఓట్లు అవసరమైన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. అదే దళిత సమాజానికి చెందిన శాసనసభ స్పీకర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. చాట్ల రవికుమార్ మాట్లాడుతూ.. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాప్రతినిధిని అవమానించడం మాత్రమే కాదని, యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, చట్టపరమైన నిబంధనల ప్రకారం పోలీసులు విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. "దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం" అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎండి జిందా, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, నాయకులు బంధం. శ్రీనివాస్ గౌడ్, సామ. శ్రీనివాసరావు, శీలం. రామ్మోహన్ రెడ్డి, బి.వీ. ఆర్ ఆర్. సింగ్ , ఆర్. మాధవరావు, బత్తుల. సాంబయ్య ,గానుగ రమణ, మామిడి పుల్లారావు, బసవరాజు, రామకృష్ణ ఎస్.కె అక్బర్, ఎస్.కె. ఉదందు వార్డు సభ్యులు 12వ వార్డు కారం దుర్గారావు,15వ వార్డు సున్నం ఈశ్వరమ్మ, 18వ వార్డు జగ్గా. కుమారి, జిల్లా నాయకురాలు సరిత, పద్మాప్రియా, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, చింతీరాల అరుణ్ కుమార్, రాజేష్, అనిల్, సురేష్, అతదితరులు పాల్గొన్నారు.

## విలన్లకు నో ఐఫోన్.. యాడ్‌లో ఎప్పుడూ 9.41

# యాపిల్ విశేషాలు తెలుసా..?

ఇంటర్నెట్ డెస్క్: యాపిల్ క్రేజే వేరు. ఇక ఐఫోన్ల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు కొత్త వెర్షన్ మార్కెట్‌లోకి వస్తోందంటే ఉండే హడావుడి అంతా ఇంతా కాదు. లాంచ్ రోజున క్యూ లైన్లలో నిలబడి మరీ వాటిని కొనేస్తారు. ఈ వారం ఐఫోన్ 18 సిరీస్ రాబోతుంది. ఈ వెర్షన్‌పై ఇప్పటికే టెక్‌ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. మరి ఇంత క్రేజ్ ఉన్న యాపిల్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు చూద్దామా..!



**మొదటి లోగో ఏంటంటే..**
యాపిల్ అనగానే మనకు గుర్తొచ్చేది సగం కొరికిన యాపిల్ పండే. కానీ, ఈ సంస్థ మొదటి లోగో ఇది కాదు. యాపిల్ చెట్టు కింద కూర్చున్న ఐజాక్ న్యూటన్ బొమ్మను లోగోగా రొనాల్డ్ వేన్ డిజైన్ చేశారు. ఆ తర్వాత దాన్ని మార్చారు. ప్రస్తుతం ఉన్న లోగోను రాబ్ జానోఫ్ రూపొందించారు. దూరం నుంచి చూసినా, పరిమాణం తగ్గించినా చెర్రీ పండులా కనిపించకుండా.. స్పష్టంగా యాపిల్ అని గుర్తు పట్టడానికి వీలుగా ఒక వైపు కొరికినట్లు పెట్టారు.

**మూడో వ్యక్తీ ఉన్నారు..**
స్టీవ్ జాబ్స్, స్టీవ్ వోజ్నియాక్‌లతో పాటు రొనాల్డ్ వేన్ కలిసి యాపిల్ సంస్థను స్థాపించారు. అయితే, కంపెనీ ప్రారంభించిన 12 రోజులకే ఆయన తన 10 శాతం వాటాను 800 డాలర్లకు అమ్మేసి బయటకు వెళ్లిపోయారు.

**ఎక్స్ ఖాతాకో ప్రత్యేకం..**
తన ఉత్పత్తులు, ఈవెంట్లను ఈ కంపెనీ తన ఎక్స్ ఖాతాలో ప్రచారం చేస్తుంది. కానీ ఆ పోస్టులు యాపిల్ ప్రొఫైల్‌లో కనిపించవు. వాటిని డార్క్ ట్వీట్ల రూపంలో పోస్ట్ చేస్తుంది. టైమ్‌లైన్‌లో ప్రకటనలుగా మాత్రమే కనిపిస్తాయే తప్ప యాపిల్ ప్రొఫైల్‌లో ఉండవు.

**యాడ్‌లలో 9:41 ఎందుకంటే?**
కంపెనీ విడుదల చేసే ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్‌బుక్‌లలో సమయం ఎప్పుడూ ఉదయం 9:41 గంటలనే సూచిస్తుంటుంది. 2007లో జరిగిన మొదటి ఐఫోన్ లాంచ్ ఈవెంట్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. దానికి సంబంధించిన విషయాలను చర్చించడానికి 42 నిమిషాలు పడుతుందని భావించారు. ఐఫోన్‌ను రివీల్ చేసే సమయానికి వినియోగదారుల గడియారాల్లో ఉన్న సమయమే ఫోన్‌లోనూ చూపించాలని ప్లాన్ చేశారు. అందుకే మొదట ఫోన్ స్క్రీన్‌పై సమయం ఉదయం 9:42 గంటలుగా సెట్ చేశారు. అయితే, దీనికి ఒక నిమిషం ముందే ఐఫోన్‌ను ఆవిష్కరించడంతో స్క్రీన్‌పై ఆ సమయాన్ని 9:41కి మార్చారు. అప్పటి నుంచి ప్రతి మోడల్‌కు సంబంధించిన యాడ్‌లో ఇదే టైం కన్పిస్తోంది. కాగా.. యాపిల్ వాచ్‌కు మాత్రం దీని నుంచి మినహాయింపు ఉంది.
ఆన్ చేసినప్పుడు కింద కనిపించేవి రంగుల బబుల్ గ్రాఫిక్స్ మాత్రమే కాదు.. మీరు మాట్లాడేటప్పుడు మీ వాయిస్ ఫ్రీక్వెన్సీ, పిచ్ ఆధారంగా ఆ రంగుల తరంగాలు కదులుతాయి. ఇక, Siri అనే వాయిస్ అసిస్టెంట్‌ను యాపిల్ సొంతంగా తయారుచేసింది కాదు. 2010లో ఒక స్వతంత్ర యాప్‌గా ఉన్న సిరిని ఈ సంస్థ కొనుగోలు చేసింది. ఐఫోన్ 4ఎస్ నుంచి తమ ఫోన్లలో అంతర్భాగంగా మార్చింది.

**విలన్లకు ఐఫోన్లు ఉండవు**
హాలీవుడ్ లేదా ఇతర సినిమాల్లో నటించే విలన్లు సినిమాల్లో ఐఫోన్ ఉపయోగించకుండా యాపిల్ కఠినమైన నిబంధనలు విధించింది. సినిమాల్లో పాజిటివ్ పాత్రలకే స్క్రీన్‌పై ఐఫోన్ వాడటానికి అనుమతి ఉంటుంది.

**14 ఏళ్లు ఆ యాప్ లేకుండా...**
ఐప్యాడ్ విడుదలైనప్పటి నుంచి దాదాపు 14 ఏళ్ల వరకు అందులో క్యాలిక్యులేటర్ యాప్ లేదట. యాప్ డిజైన్ పర్ఫెక్ట్‌గా లేదని స్టీవ్ జాబ్స్ ఓసారి దాన్ని తిరస్కరించారు కూడా. ఇటీవలే ఐప్యాడ్ ఓఎస్18లో దీన్ని తీసుకొచ్చారు

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన 150 మంది యువకులు

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..**



**భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మనీష్ అధ్యక్షతన పెద్ద సంఖ్యలో యువత మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా,వారికీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిరు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జీవన్, రుచిత్,వేణు,కిరణ్, ఆకాశ్, సంపత్, సోహెల్, కారుణ్య, సంతోష్, శ్రీ చరణ్, సాయి కమల్, సాయి తేజ, శేషాంత్, ఆదిత్య, సాయి కిరణ్, రాజక్, శివ, వంశీ, మనోజ్, కార్తికేయ, సన్నీ, వివేక్, రాఖీ, సందీప్, విక్కీ, అనిల్ యారా, సాయి శివ, అనిల్, శ్రీకాంత్, అజయ్, చరణ్, సాయి, హరీష్, రాకేష్, బన్నీ, రేవంత్, సిద్ధు, సంజయ్, నిఖిల్, అన్వేష్, భారత్, సూర్య, జయంత్, హర్ష వర్ధన్, జంగంపెల్లి సాయి, సాయి చరణ్ (బ్యారెక్స్) తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. యువత భవిష్యత్‌తో పాటు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని పేర్కొన్నారు.యువత పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో,ముఖ్యంగా యువతలో బిఆర్ఎస్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,23వ వార్డు యువత తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో మూడోసారి..
## మారుతి కార్ల ధరలు పెంపు!



ప్రముఖ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి.. 2026 బాలెనో ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేసింది కొన్ని రోజులకే, తమ ఇతర మోడల్స్ ధరలను మరోసారి పెంచనున్నట్లు వెల్లడించింది. ఈ ధరల పెరుగుదల మూడు నెలల్లో మూడోసారి కావడం గమనార్హం. కంపెనీ ప్రకారం.. ముడిసరుకుల ఖర్చులు నిరంతరం పెరుగుతున్న కారణంగా, ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ. 20,000 వరకు పెంచాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ధరల పెంపు ఈ నెల నుంచే అమల్లోకి వస్తుంది. మారుతి సుజుకి మాత్రమే కాకుండా.. కార్ల ధరలను పెంచిన కంపెనీల జాబితాలో టాటా మోటార్స్ కూడా ఉంది. 1 సెప్టెంబర్ 2026 నుంచి అమలులోకి వచ్చేలా, తమ పెట్రోల్/డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణికి గరిష్టంగా రూ.25,000 వరకు పెంపును ప్రకటించింది. హ్యుందాయ్ మోటార్ కూడా జనవరి, జూన్‌లలో చేసిన సవరణల తర్వాత ఈ ఏడాది మూడవసారిగా, సెప్టెంబర్ నుంచి తమ పోర్ట్‌ఫోలియో అంతటా ధరలు 1% వరకు పెరుగుతాయని తెలిపింది. మహీంద్రా ఉ మహీంద్రా ఇప్పటికే జూలై 2026 నుంచి వాఖఎ ధరలను సగటున 2.7% పెంచింది.

## బంగారం, వెండిలో పెట్టుబడులకు షగున్ సిప్




డిజిటల్ విధానంలో పసిడి, వెండిని కొనుగోలు చేసేందుకు ఉపయోగపడేలా 'షగున్ సిప్'ను ప్రవేశపెట్టినట్లు యాక్సిస్ ఎంఎఫ్ వెల్లడించింది. యాక్సిస్ గోల్డ్ ఫండ్, యాక్సిస్ సిల్వర్ ఫండ్ ఆఫ్ ఫండ్‌లలో గ్రాముల లెక్కన పెట్టుబడులు పెట్టేందుకు ఈ తరహా డిజిటల్ సిప్ ఫీచరును ప్రవేశ పెట్టడం పరిశ్రమలోనే ఇది తొలిసారని పేర్కొంది. 25 కేజీల దాకా బంగారం, 50 కేజీల వరకు వెండి కొనుగోలు కు అవసరమయ్యే మొత్తాన్ని పోగు చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. డిజిటల్‌గా ఇన్వెస్ట్ చేయడంతో ఫిజి కల్ రూపంలో అదనపు వ్యయాలు, భద్రపర్చు కోవాల్సిన భారం ఉండదని సంస్థ తెలిపింది.

## ఇషాన్ రికార్డు డబుల్ సెంచరీ..
## ఎట్టకేలకు ఈస్ట్ జోన్ ఆలౌట్..!



దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్(270) రికార్డు ద్విశతకంతో రెచ్చిపోయాడు. తొలి రోజే సెంచరీతో జట్టుకు భారీ స్కోరందించిన ఇషాన్.. రెండో రోజూ విధ్వంసాన్ని కొనసాగించాడు. కుమార కుషగ్ర (101)తో రెండొందలకు పైగా భాగస్వామ్యం నెలకొల్పాడు. ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), శిఖర్ మోహన్(85)లు కూడా దంచేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ 708 పరుగులు వద్ద ఆలౌటైంది. దులీప్ ట్రోఫీ టైటిల్ పోరులో ఈస్ట్ జోన్ జట్టు భారీ స్కోర్ కొట్టింది. తొలిరోజే సౌత్ జోన్ బౌలర్లను వణికిస్తూ ఇషాన్ కిషన్(270: 334 బంతుల్లో 30 ఫోర్లు, 7 సిక్సర్లు) మరింత భయపెట్టాడు. తొలి రోజే సెంచరీతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పదోసారి మూడంకెల స్కోరందుకున్న ఇషాన్.. రెండో రోజూ రెచ్చిపోయాడు. ఓవర్‌నైట్ స్కోర్ 385/4తో ఆట మొదలెట్టిన జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. సౌత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేసిన ఈ చిచ్చరపిడుగు.. కుమార కుషగ్ర(101)తో కలిసి స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే దులీప్ ట్రోఫీ ఫైనల్లో డబుల్ సెంచరీ సాధించాడు ఇషాన్. తద్వారా టైటిల్ పోరులో ద్విశతకం బాదిన ఐదో ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు.

**తొలిరోజు 385/4**
చిదంబరం స్టేడియంలో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ చెలరేగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జట్టుకు ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), వైభవ్ సూర్యవంశీ(44)లు శుభారంభమిచ్చారు. సిరాజ్, మిలింద్ వంటి బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న వైభవ్ తొలి వికెట్‌కు వంద రన్స్ జోడించాడు. వైభవ్ అర్ధ శతకం చేజార్చుకోగా.. ఈశ్వరన్ ఫిఫ్టీతో మెరిశాడు. ఆపై శిఖర్ మోహన్(85) ధనాధన్ ఆడాడు. లంచ్ తర్వాత నుంచి ఇషాన్, కుషగ్రలు సౌత్ బౌలర్లను విసిగిస్తూ క్రీజులో పాతుకుపోగా తొలి రోజు ఆట ముగిసే సరికి ఈస్ట్ 4 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

## పాక్‌లో భారత జట్ల పర్యటనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!




పాకిస్తాన్‌లో వచ్చే ఏడాది జరగనున్న సౌత్ ఏషియన్ ఫెడరేషన్ (శాఫ్) గేమ్స్‌కు భారత్ తమ బృందాన్ని పంపేందుకు సమ్మతి తెలిపినట్లు ఆ దేశ మీడియా చెప్పుకుంటుంది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్‌లో జరిగే క్రీడా పోటీలకు భారత బృందం నిజంగానే వెళ్తుందా అని భారతీయులు చర్చించుకుంటున్నారు. శాఫ్ గేమ్స్‌లో పాల్గొనేందుకు భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పాకిస్తాన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఖాలిద్ మెహమూద్ వెల్లడించినట్లు 'ది న్యూస్ పాకిస్తాన్' అనే వార్తా సంస్థ పేర్కొంది. ది న్యూస్ పాకిస్తాన్ కథనం ప్రకారం.. దక్షిణాసియా ఒలింపిక్ అసోసియేషన్‌కు సంబంధించిన ఉన్నతస్థాయి సమావేశంలో భారత్‌కు ప్రాతినిధ్యం ఉందని మెహమూద్ తెలిపారు. భారత్ నుంచి ఎంత మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారు.. ఏయే క్రీడాంశాల్లో బరిలోకి దిగుతారు.. అనే వివరాలు వచ్చే ఏడాది జనవరిలో వెల్లడించే అవకాశం ఉందని ఆయన అన్నారు. శాఫ్ గేమ్స్‌లో క్రికెట్, హాకీ సహా 28 క్రీడాంశాలు ఉంటాయి. భారత హాకీ జట్టు చివరిగా 2006లో పాక్‌లో పర్యటించగా.. భారత క్రికెట్ జట్టు చివరిగా 2008లో పాక్‌లో పర్యటించింది.



# చిరంజీవి-వశిష్ఠ ఇద్దరూ వేరే ప్రాజెక్టులతో బిజీ

## 'విశ్వంభర' రిలీజ్‌పై కొనసాగుతున్న సస్పెన్స్!

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు వశిష్ఠ కాంబినేషన్‌లో తెరకెక్కిన భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'పై మరోసారి చర్చ మొదలైంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేకపోవడంతో మెగా అభిమానుల్లో ఆసక్తితో పాటు కొంత అయోమయం కూడా నెలకొంది. ఒకవైపు చిరంజీవి తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉంటే.. మరోవైపు దర్శకుడు వశిష్ఠ కూడా తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. చిరంజీవి–వశిష్ఠ కాంబినేషన్‌లో వచ్చిన 'విశ్వంభర'ను మొదటి నుంచే భారీ స్థాయిలో తెరకెక్కించారు. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే విడుదలైన సినిమా ప్రచార కంటెంట్ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా చిరంజీవిని ఫాంటసీ ప్రపంచంలో సరికొత్తగా చూపించబోతున్నారనే ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది.అయితే ఈ సినిమా తొలుత 2025 జనవరిలో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. వివిధ కారణాలతో విడుదల వాయిదా పడింది. అనంతరం 2026 సమ్మర్‌లో విడుదల చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. ఆ షెడ్యూల్ కూడా కార్యరూపం దాల్చలేదు.ప్రస్తుతం చిరంజీవి తన తదుపరి చిత్రం 'కాకా' కీలక షెడ్యూల్‌లో బిజీగా ఉన్నట్లు సమాచారం. దీంతో 'విశ్వంభర' కంటే ఆయన ఫోకస్ ప్రస్తుతం కొత్త ప్రాజెక్ట్‌పై ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు దర్శకుడు వశిష్ఠ కూడా ఇప్పటికే నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో తన తదుపరి సినిమాను ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌పై కూడా ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది.దీంతో ఒకే కాంబినేషన్‌లో మొదలైన 'విశ్వంభర' ప్రయాణంలో హీరో, దర్శకుడు ఇద్దరూ తమ తదుపరి ప్రాజెక్టుల వైపు వెళ్లిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదే ఇప్పుడు మెగా అభిమానులను వేధిస్తున్న ప్రధాన ప్రశ్న. గతంలో 'విశ్వంభర'ను అక్టోబర్ మధ్యలో విడుదల చేసే అవకాశం ఉందనే టాక్ వినిపించింది. అయితే ఇప్పటివరకు దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు.దీంతో సినిమా నిజంగా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందనే విషయంలో క్లారిటీ లేకుండా పోయింది. ఇప్పటికే పలుమార్లు విడుదల వాయిదా పడటంతో అభిమానులు అధికారిక అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్నారు.

# 8 ఏళ్ల తర్వాత వస్తున్న సినిమాపై భారీ అంచనాలు

బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి బిపాసా బసు మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. ఇప్పుడు ఓ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. దాదాపు ఎనిమిదేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత బిపాసా బసు నటిస్తున్న కొత్త సినిమాపై బాలీవుడ్‌లో ఆసక్తి నెలకొంది. ప్రముఖ దర్శకుడు హన్సల్ మెహతా తెరకెక్కిస్తున్న పీరియడికల్ క్రైమ్ థ్రిల్లర్ 'బారాబంకి' లో బిపాసా బసు కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. క్రైమ్, డ్రామా అంశాలతో రూపొందుతున్న ఈ సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం 'బారాబంకి' కథ 1984లో చోటుచేసుకున్న ఓ యథార్థ ఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. ఆ కాలం నాటి పరిస్థితులు, నేర నేపథ్యం, మానవ సంబంధాలను మేళవిస్తూ హన్సల్ మెహతా ఈ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. పీరియడిక్ బ్యాక్‌డ్రాప్‌లో క్రైమ్, డ్రామాను మిళితం చేస్తూ సినిమాను తెరకెక్కిస్తున్న నేపథ్యంలో.. హన్సల్ మెహతా మార్క్‌లో ఉండే రియలిస్టిక్ మేకింగ్ కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. 'బారాబంకి'లో బిపాసా బసుతో పాటు యువ నటులు సన్నీ కౌశల్, విశాల్ జేత్వా కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సీనియర్ హీరోయిన్ బిపాసా అనుభవంతో పాటు యువ నటుల ఎనర్జీ, హన్సల్ మెహతా విభిన్నమైన టేకింగ్ కలిసి ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను పెంచుతున్నాయి. అయితే బిపాసా పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం చిత్రబృందం ప్రస్తుతానికి వెల్లడించలేదు. కథలో ఆమె పాత్ర కీలక మలుపులకు కారణమవుతుందా? లేక కథను నడిపించే ప్రధాన పాత్రలో కనిపిస్తారా? అనేది సినిమా విడుదలకు దగ్గరయ్యే కొద్దీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బిపాసా బసు చివరిసారిగా 'అలోన్' సినిమాలో హీరోయిన్‌గా కనిపించారు. ఆ తర్వాత ఆమె సినిమాలకు దూరంగా ఉంటూ వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. 2016లో నటుడు కరణ్ సింగ్ గ్రోవర్‌ని వివాహం చేసుకున్న బిపాసా.. ఆ తర్వాత కుటుంబ జీవితంలో బిజీ అయ్యారు. 2022లో ఈ దంపతులకు కుమార్తె జన్మించింది. మాతృత్వాన్ని పూర్తిగా ఆస్వాదించేందుకు బిపాసా సినిమాలకు మరింత దూరంగా ఉన్నారు.ఈ కారణంగా ఆమెను వెండితెరపై మళ్లీ చూడాలని అభిమానులు చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు 'బారాబంకి'తో బిపాసా రీ–ఎంట్రీ ఇస్తున్నారనే వార్త వారిలో మరింత ఆసక్తిని పెంచుతోంది.




# రకుల్ ప్రీత్ సింగ్ రీ-ఎంట్రీకి రెడీనా..

## ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి, అసలు కారణం ఇదే!

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్లుగా వెలిగిన వారు.. ఆ తర్వాత ఒక్కసారిగా సినిమాలకు దూరమై ప్రేక్షకులకు కనిపించకుండా పోతుంటారు. ప్రస్తుతం యంగ్ హీరోయిన్ల హవా కొనసాగుతుండటంతో పలువురు సీనియర్ హీరోయిన్లకు అవకాశాలు తగ్గుతున్నాయి. కొందరు పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలో స్థిరపడుతుండగా.. మరికొందరు బిజినెస్, ఇతర రంగాలపై ఫోకస్ పెడుతున్నారు. ఇదే సమయంలో ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. సినిమాలకు కొంతకాలంగా దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ వర్కౌట్స్ ప్రారంభించారు.

జిమ్‌లో కష్టపడుతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. రకుల్ మళ్లీ సినిమాల్లోకి రాబోతున్నారా? అనే చర్చ మొదలైంది.రకుల్ ప్రీత్ సింగ్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కాలేజీ రోజుల్లోనే మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో హీరోయిన్‌గా సినీ ప్రయాణం ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'కెరటం' సినిమాతో పరిచయమైన రకుల్.. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' తో మంచి విజయాన్ని అందుకుని ఒక్కసారిగా టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారారు. అనంతరం పలువురు స్టార్ హీరోల సరసన నటించి వరుస అవకాశాలను సొంతం చేసుకున్నారు. తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న రకుల్.. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికల జాబితాలో చోటు సంపాదించారు. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్.. ప్రస్తుతం హిందీ చిత్రాలపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.తాను ప్రేమించిన బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని రకుల్ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత వ్యక్తిగత జీవితానికి కూడా సమయం కేటాయిస్తూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు.అయితే కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంతో అభిమానులు రకుల్ కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో తీవ్రమైన నడుము నొప్పి కారణంగా ఆమె కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. దీంతో వర్కౌట్స్‌కు కూడా దూరంగా ఉన్నారు.తాజాగా దాదాపు ఏడాదిన్నర విరామం తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ ప్రారంభించారు. నడుముకు బెల్ట్ ధరించి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను రకుల్ షేర్ చేశారు. వైద్యుల సలహా మేరకు సేఫ్టీ గేర్‌తో మళ్లీ వర్కౌట్స్ మొదలుపెట్టినట్లు ఆమె వెల్లడించినట్లు సమాచారం.






# 'రణబాలి' టీజర్ అప్‌డేట్ వచ్చేసింది

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకుడు. వీరిద్దరి పెళ్లి చేసుకున్న తర్వాత కలిసి చేసిన తొలి సినిమా ఇదే కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్టోబర్ 16 ఈ సినిమా విడుదల కానుంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 9న టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. కాగా ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్‌కి మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతుండగా.. విజయ్ ఇందులో యోధుడి పాత్రలో కనిపించనున్నాడు. అజయ్, అతుల్ సంగీతం అందిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.